ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

సోమవారం 5 ఫిబ్రవరి 2026 www.prajaswaramdailly.com 4 PM

## రామలింగేశ్వర స్వామి ఆలయజాతరకు తరలిరండి

**పూర్ణరాజు గౌడ్ తూప్రాన్ 5 (ప్రజాస్వరం)**

తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ (జేజపట్నం)లో సంక్రాంతి పండుగ కు జరిగే జాతర కు ముస్తబాయిన ఆలయం భక్తులు పరిసర ప్రాంతాల మండలాల ను భారీగా తరలిరావాలని ఆలయ అర్చకులు సలక ఆత్రేయ శర్మ తెలిపారు ఈ జాతర మహోత్సవలు ఈ నెల 15 న గురువారం నుండి 17-01-2026 శనివారం వరకు జరుగుతుంది. జాతర కొనసాగుతోంది మొదటి రోజు గురువారం రుణ్ణ గణపతి పూజ, పుణ్యాహవాచనం, క్షురాభిషేకం, అర్చణ సాయంత్రం 05:00 గంటలకు.రెండవ రోజు శుక్రవారం అభిషేకాలు, గోపిలా కాలువలు, శివ 17/01/2026 శనివారం★: ఉదయం 06:00 గంటలకు రుద్ర సపాఠ మంత్ర




హోమాలు 07:30 ని.లకు రక్షోత్తర వాహన ఇట్టి తాళ్ళక్రమాలతో భక్తుల అపూర్వ సంఖ్యలో పాల్గొని కృపకు పాత్రులు కాగలరు.ఆలయ అర్చకులు శ్రీ శలాక ఆత్రేయ శర్మ గ్రామ సర్పంచ్ జీ. సంతోష్ రెడ్డి పాలకవర్గం కోరుతున్నారు

# జాగృతి రాజకీయ పార్టీగా మారుతుంది

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుంది

### వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా, రాజకీయ శక్తిగా తిరిగివస్తా

### శాసన మండలిలో కవిత భావోద్వేగ ప్రసంగం



**హైదరాబాద్ , ప్రజాస్వరం**

తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుందని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని, కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతానని,. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా, రాజకీయ శక్తిగా తిరిగివస్తానని కవిత, జాగృతి అధ్యక్షురాలు తెలిపారు. : శాసన మండలిలో భావోద్వేగంతో ప్రసంగించారు. మాట్లాడుతున్న క్రమంలో ఆమె కంటతడి పెట్టుకున్నారు. గతేడాది సెప్టెంబర్ 3న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామాను ఛైర్మన్ ఫార్మాట్ లోనే పంపినట్లు చెప్పారు. ఆవేశంతో కాకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఛైర్మన్ సూచించారని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో కూడా రాజీనామా ఆమోదించాలని కోరానన్నారు. అయినా తన రాజీనామాపై 4 నెలల సమయంలోనూ నిర్ణయం తీసుకోలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన బీఆర్ ఎస్ , నిజామాబాద్ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి తనకు అనేక కట్టుబాట్లు ఎదుర య్యాయని కవిత వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించు కున్నట్లు తెలిపారు. తన రాజీనామా ఆమోదించాలని కోరుతున్నట్లు చెప్పారు. కేసీఆర్, ప్రొ.జయశంకర్ స్ఫూర్తితో తాను ఉద్యమంలోకి వచ్చానన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే తనపై ఆంక్షలు మొదల య్యాయని, బీఆర్ఎస్ తనను ఘోరంగా అవమానిం చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐతో పోరాడేటప్పుడు పార్టీ తనకు అండగా నిలవలేదని, కేసీఆర్‌పై కక్షతో బీజేపీ తనను జైలులో పెట్టించిం దన్నారు.

తాను రాజీనామా చేసి 4 నెలలైందని, దయచేసి ఆమోదించాలని కవిత మండలి ఛైర్మన్ గుత్తాను కోరారు. రాజీనామాపై పునరాలోచన లేదని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గొడవలు ఆస్తుల పంచాయితీ అని కాంగ్రెస్ విమర్శిస్తోందన్నారు. తన బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నానని, ఇది ఆస్తుల పంచాయితీ కాదని వివరించారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు మహిళలపై ఎంతో చిన్నచూపు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంకోర్టులో హరీశ్‌రావుకు ఊరట

**హైదరాబాద్, ప్రజాస్వరం**



ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టులో మాజీ మంత్రి హరీశ్ రావుకు ఊరట కలిగింది. ఆయనను విచారించాలనే పిటిషన్‌ను సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టేసింది. సోమవారం ఆ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలను విన్న కోర్టు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. అనంతరం ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ కూడా కొట్టివే స్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

డిసెంబర్ 2024లో సిద్దిపేట కు చెందిన వ్యాపారి గంధగోని చక్రధర్ గౌడ్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు అప్పటి పోలీసు అధికారులు తన ఫోన్‌ను అక్రమంగా ట్యాప్ చేశారని, తనను మానసికంగా వేధించి భయభ్రాంతులకు గురిచేశారని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలని ఆయన తెలంగాణ హైకోర్టు ను ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు కేసులో తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ అప్పట్లో కేసును కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున, మాజీ మంత్రి హరీశ్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టును అభ్యర్థించగా సోమవారం ధర్మాసనం విచారణ చేపట్టి పిటిషన్‌ను కొట్టివేసింది.




## ఎస్‌పీఎల్ సీజన్-5 విజేతగా బుల్స్ టీమ్

మేడ్చల్, (ప్రజాస్వరం):మేడ్చల్ జిల్లా శ్రీరంగవరం ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. 2025 అక్టోబర్ 19న ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొన్నాయి.టోర్నమెంట్‌ను బీసీసీఎస్ ఛైర్మన్ ఏ. చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీసీఎస్ బోర్డు సభ్యులు విజయవంతంగా నిర్వహించారు.ఫైనల్ మ్యాచ్‌లో బుల్స్ జట్టు విజేతగా నిలువగా, వరం వారియర్స్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ కి మేడ్చల్ సీఐ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులుఅం దజేశారు..ఈ టోర్నమెంట్‌కు జే. భూపాల్ జి. కృష్ణ, పోచయ్య (మాజీ సర్పంచ్), ఎం. నరసింహ, దేవేంద్ర రెడ్డి, చందర్ (మాజీ సర్పంచ్),భాను చందర్, రమేష్ (పోలీస్), నరేష్, కొండల్ రెడ్డి స్పాన్సర్లుగా వ్యవహరించారు.




## పునర్విభజన.. పూర్తి గా అన్యాయం

### గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన గోలి సంతోష్

గజ్వేల్ జనవరి 05 ప్రజాస్వరం..సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డుల పునర్విభజనలో పూర్తి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శివాలయం కాలనీ వాసులు పాత 17వ వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ మాట్లాడుతూ, గతంలో శివాలయం కాలనీ 17వ వార్డు రెండు వార్డులలో కలవడం వల్ల అభివృద్ధికి ఆమేడ దూరంలో ఉందని ఇప్పుడు అది కాస్త 6 వ వార్, 13వ వార్డు, 17వ వార్డు అంటూ కాలనీ విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరిగిందని దయచేసి అధికారులు ఏదో ఒక వార్డులో శివాలయం కాలనీని ఏర్పాటు చేయాలని, వార్డుల పునర్విభ జనలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ వార్డుల్లో కూడా సరియైన పద్ధతిలో విభజన జరగలేదని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్,బి ఆర్ ఎస్ నాయకులు గుంటుకు రాజు,నాయకులు పాత రాజు, మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మస్తాన్ వల్లీ, వెంకటేశ్వర్లు, నాగరాజు,రజనీకాంత్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## నిషేధిత చైనా మాంజా అమ్మకాలు..

### ముగ్గురిపై కేసులు

### 318 చైనా మాంజా బండల్స్ సీజ్: సీఐ రవీందర్ రెడ్డి



బొల్లారం, జనవరి 05(ప్రజా స్వరం)బొల్లారం పరిధిలోని మల్లన్న బస్తీలో అక్రమంగా నిషేధిత చైనా మాంజను విక్రయిస్తూ, నిల్వ ఉంచిన ముగ్గురు దుకాణదారులపై బొల్లారం పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసుల తనిఖీల్లో ఈ అక్రమ వ్యాపారం వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చిల్కుల వినోద్ రెడ్డి (జ్యోతి డిజిటల్ సర్వీస్ షాప్), శివ జనమ్ విశ్వకర్మ (శ్రీహాన్స్ స్టేషనరీ షాప్), బీరమ్ అశోక్ రెడ్డి (హిందూ కిరాణా షాప్)లు నిషేధిత చైనా మాంజను విక్రయిస్తూ, నిల్వ ఉంచినట్లు గుర్తించారు.ఈ ఘటనలో BNS యాక్ట్ మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం మూడు కేసులు నమోదు చేసి, మొత్తం 318 నిషేధిత చైనా మాంజ బండల్స్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు బొల్లారం ప్రాంత వ్యాపారస్తులకు హెచ్చరిక జారీ చేశారు. నిషేధిత చైనా మాంజను విక్రయించినా లేదా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. ఈ నిషేధిత చైనా మాంజ వల్ల మనుషులకే కాకుండా పక్షుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ప్రమాదం ఉందని తెలిపారు.

## అమీన్‌పూర్ సర్కిల్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

### – డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పర్యటన

**అమీన్‌పూర్, జనవరి 05(ప్రజా స్వరం)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ డి. ప్రదీప్ కుమార్ గారు పర్యటించారు.ఈ సందర్భంగా అమీన్‌పూర్, బీరంగూడ, ఆర్.సి.పురం, భారతి నగర్, బొల్లారం డివిజన్లలోని ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ పోల్స్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శుభ్రత పనులు చేపట్టారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.అలాగే పరిసర ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఈ వెంకట రమణ, కార్యాలయ సిబ్బంది, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

